సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 5 జూన్ 2024 పేజీలు 8

# మల్కాజ్‌గిరిలో ఎగిరిన కాషాయం జండా

- 3,91,655 ఓట్ల భారీ మెజారిటీతో ఈటల గెలుపు
- రెండవ స్థానంతో సరిపెట్టుకున్న పట్నం సునీత మహేందర్ రెడ్డి
- మూడవ స్థానానికి పడిపోయిన ఆర్.ఎల్.ఆర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: దేశంలోనే అతి పెద్ద పార్లమెంట్ నియోజకవర్గమైన మల్కాజిగిరి నియోజకవర్గంలో ఈటెల రాజేందర్ భారీ మెజారిటీతో గెలుపొందారు. బి.జె.పి కాషాయం జెండా మల్కాజిగిరి గడ్డ పై ఎగురవేసింది. ఇక్కడి నుంచి పోటీ చేసిన ఆ పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి పై ఈటెల రాజేందర్ 3,91,655 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు. ఇక ఇక్కడ నుంచి పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి 5,91,499 ఓట్లు సాధించి, రెండవ స్థానంలో నిలువగా, 2,97,636 ఓట్లు పొందిన బీ.ఆర్.ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మూడవ స్థానంలో నిలిచారు .దీనితో ఇంతకాలం నెలకొన్న ఉత్కంఠతకు తెరపడింది.మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు కీసర మండలం బో గారం లోని హోలీమేరీ కళాశాలలో ఐదు అసెంబ్లీ నియోజక వర్గాల ఓట్లు, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఎల్.బి.నగర్ అసెంబ్లీ ఓట్లు, వెస్లీ కాలేజీ లో కంటోన్మెంట్ నియోజక వర్గం ఓట్లు లెక్కింపు చేశారు. ఈ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్లను రౌండ్ల వారీగా లెక్కింపు చేపట్టారు. మొత్తం 21 రౌండ్లుగా ఓట్ల లెక్కింపు చేపట్టారు.

**ప్రతి రౌండ్ లోనూ ఈటల రాజేందర్‌కే మెజారిటీ :** కాగా, బి.జె.పి అభ్యర్థి ఈటెల రాజేందర్ ప్రతి రౌండ్ లోనూ తన ఆధిక్యతను కనపరుస్తూ వచ్చారు. ఏ ఒక్క రౌండ్ లోనూ కాంగ్రెస్ ఆధిక్యతను కనపర్చ లేక పోయింది. ఇక, బి.ఆర్.ఎస్ మూడవ స్థానానికి పడిపోయింది. ఇక్కడి నుంచి పోటీ చేసిన స్వతంత్ర అభ్యర్థి తల్లడ వెంకటేశ్వర్లు కి 6,731ఓట్లు రాగా, బి.ఎస్.పి అభ్యర్థి శీలం అనితా రెడ్డికి మిగతా 3లో

## హైదరాబాద్ మజ్లీస్ పార్టీ అభ్యర్థి

# అసదుద్దీన్ ఘన విజయం

**బిజెపి అభ్యర్థి మాధవిలతపై 3లక్షల పైచిలుకు ఓట్లతో గెలిచిన మజ్లీస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంకు జరిగే ఏన్నికల్లో, ప్రతిసారి ఏన్నికల ఫలితాలు ఎంతో ఉత్కంఠభరితంగా కొనసాగుతుందన్న విషయం నగరవాసులకు తెలిసిందే. ఈసారి జరిగిన ఏన్నికల కౌంటింగ్‌లోకూడ బి.జె.పి.,మజ్లీస్ పార్టీల మధ్య పోటా,పోటీ కొనసాగింది. ఈసారి జరిగిన పార్లమెంట్ సార్వత్రిక ఏన్నికల్లో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఏన్నికల రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి ఆధ్వర్యంలో నిర్వహించిన కౌంటింగ్‌లో మొత్తం 24 రౌండ్ల ఓట్ల లేక్కింపులో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం తరపున మజ్లీస్ పార్టీనుంచి మిగతా 3లో

## ప్రశాంతంగా హైదరాబాద్ పార్లమెంట్ ఎన్నికల

# ఓట్ల లెక్కింపు పూర్తి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం ఏన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినందుకు,అందుకు సహకరించిన ప్రజాప్రతినిధులకు,అధికారులకు, సిబ్బందికి, పోలీసు అధికారులకు, ప్రజలకు ప్రత్యేకంగా హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి కృతజ్ఞతలు తెలియజేశారు. పోలింగ్‌తోపాటు ఓట్ల లేక్కింపు ప్రక్రియ సజావుగా పూర్తి అయిందని, మంగళవారం ఓట్ల లేక్కింపు కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగిందని ఆయన తెలిపారు. పార్లమెంట్ ఏన్నికల కోడ్ వచ్చినప్పటినుంచి ఏన్నికలు పూర్తి అయ్యేవరకు మిగతా 3లో


# నాగర్ కర్నూల్ ఎంపీగా మల్లు రవి గెలుపొందడం అభినందనీయం

## పిసిసి మాజీ జాయింట్ సెక్రెటరీ డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్: నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందిన మల్లు రవికి పిసిసి మాజీ జాయింట్ సెక్రెటరీ డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మల్లు రవ ఎంత కృషి చేశారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసి ప్రజల సంక్షేమాన్ని కృషి చేసిందన్నారు. అయితే పేదలను పట్టించుకోని భారత రాష్ట్ర సమితి నాయకులు ఆరు గ్యారెంటీలను అవమానపరిచే విధంగా మాట్లాడుతున్నారని, వారు మాట్లాడిన మాటలకు బహుమతిగా ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ కి బుద్ధి చెప్పారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు పథకాలు అమలు చేయడంలో భాగంగా రేషన్ కార్డులు జారీకి సమయం లేకుండానే పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో లబ్ధిదారులకు వైట్ రేషన్ కార్డులు ప్రభుత్వం జారీలు చేయలేకపోయిందన్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయక త్వంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోయినప్పటికీ వైట్ రేషన్ కార్డు జారీ చేయనప్పటికి అన్ని వర్గాల ప్రజలకు ఐదు లక్షల రాజు ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచుతూ అందరికి వర్తింపజేయడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని అన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరుగుతుందన్న ఆవేదనతో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఆరు గ్యారెంటీల్లో మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో బస్సు రవాణా సౌకర్యం, 2 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇవ్వడం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకం వర్తింపజేయడం, ఐదు లక్షల నుండి 10 లక్షల రూపాయలకు రాజు ఆరోగ్యశ్రీ పథకం పెంచడం, ఇందిరమ్మ ఇల్లా లబ్ధిదారులకు మహిళలకు ఐదు లక్షల రూపాయలు వర్తింపజేయడం లాంటి పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. ఆరో పథకాన్ని ఎన్నికల కోడ్ ఉన్నందున పరిగణలోకి తీసుకోలేరని ఈ సందర్భంగా గుర్తు చేశారు.


# తెలుగుదేశం విజయం తెలుగు రాష్ట్రాల్లోనే వెలుగు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్, ప్రపంచ ప్రఖ్యాత నేత స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ తెలుగు రాష్టాల్లో చెరగని ముద్రవేసుకొని రెండు రూపాయలకే కిలో బియ్యం, జనత బట్టలు, కుడు, గుట్ట అనే నినాదం తో వచ్చిన మహా మనిషు ఎన్టీఆర్ అని టీఎన్టీయూసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏబీఆర్ మోహన్ రావు పేర్కొన్నారు.ఆ మంచి పనులు ఇప్పటికీ కాపాడుతూనే వుంటాయని, చంద్రబాబు నాయుడు కూడా వాటిని కొనసాగించారని, గత 5ఏళ్లు ఏపీ అధోగతిలో ఉన్నప్పుడు ఈ పదకాలే కాపాడాయని, ఎన్టీఆర్ ఆశీస్సులతో కూటమి ద్వారా చంద్రబాబు కు ఆశీస్సులందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నారా లోకేష్, బాలకృష్ణ, భారత్ నీ గెలిపించిన స్థానిక ప్రజలకు , తెలంగాణ లో బీజేపీ 8 సీట్లు గెలుచుకుందని ఇందుకు కూటమి తరుపున అందరికి మోహన్ రావు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్టీసీ బస్సు - బైకు డీ

- గాయాల పాలైన బైక్ డ్రైవర్ను ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి
- బస్సులో ఉన్న 50 మందికి పైగా ప్రయాణికులు సురక్షితం
- బస్సు డ్రైవర్‌కు స్వల్ప గాయాలు



ప్రమాదంలో మృతిచెందిన కొన్నింటి అంజయ్యా

కోటపల్లి,మేజర్‌న్యూస్ (జూన్ 04): కోటిపల్లి నుండి వికారాబాద్ వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొన్న సంఘటన కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లింగంపల్లి చౌరస్తా వద్ద మంగళవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి కోటపల్లి ఎస్సై స్రవంతి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... కోటపల్లి నుండి 55 మంది ప్రయాణికులను తీసుకుని వికారాబాద్‌కు వెళుతున్న లోకల్ బస్ ( ఏపీ 29 జడ్ 3242) లిం గంపల్లి చౌరస్తా వద్ద రామాపూర్ వైపు నుండి ఎదురుగా వస్తున్న బైక్ (ఏపీ 13ఎం 3804) పై ఉన్న వ్యక్తి అతివేగంతో బస్సు మీదకు రావడానికి గమనించిన డ్రైవర్ బైకును తప్పించబోయి అదుపుతప్పి పక్కనే ఉన్న కల్వర్టును ఢీకొని కాలువలోకి జారింది. ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న వ్యక్తికి తల కు బలమైన గాయాలు తగలడంతో సొమ్మసిల్లి పడిపోయాడు. వెంటనే అంబులెన్స్ ను రప్పించి తాండూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు మృతుని మామ మహేష్ తెలిపారు. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణి కులకు ఎలాంటి ప్రమాద ము జరగలేదు. బైకుపై ఉన్న వ్యక్తి దారూర్ మండలం కుక్కింద గ్రామానికి చెందిన కొన్నింటి అంజయ్య (45)గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మృతిచెందిన అంజయ్య కు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృత్తిని మామ మహేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం అనంతరం అప్పగిస్తామని పోలీసులు తెలిపారు.







ప్రమాదం జరిగిన చోట గుమిగూడిన జనాలు



ఆల్వాల్, మేజర్ న్యూస్: మల్కాజ్గిరి పార్లమెంట్ బీజేపీ ఆభర్థి ఈటల రాజేందర్ భారీమెజారిటీ తో విజయం సాధించున సందర్భంగా ఈటల ను కలసి అభినందనలు తెలిపిన చింతల మాణిక్య రెడ్డి మిగితా నాయకులు, కార్యకర్తలు.

# సీసీ రోడ్డు వేశారు.. కానీ నీళ్లు పట్టడం మరిచారు

## పర్యవేక్షణ లోపం కారణంగానే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

యాచారం మేజర్ న్యూస్( జూన్ 04) బీ మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో గత నాలుగు రోజుల క్రింద ఎంజిఎస్ఆర్ఆజీఎస్ నిధుల నుండి 15 లక్షల రూపాయలతో గ్రామంలో సీసీ రోడ్డు వేశారు. కానీ, దానికి మళ్ళీ తిరిగి చూసే నాథుడే కరువు అయ్యారు.సీసీ రోడ్డుపై కట్టలు కట్టి క్యూరింగ్ చేపట్టాలి అలా చేపడితేనే రోడ్డు నాణ్యతగా ఉంటుంది.ఇంత వరకు రోడ్డు వేసి రోజులు గడుస్తున్న కూడా క్యూరింగ్ జరగకపోవడంతో.. రోడ్డు వేశామా అంటే వేశాం అన్నట్లుగా రోడ్డు వేసి నిర్లక్ష్యంగా వదిలేశారు. క్యూరింగ్ సరిగా చేయకుంటే పది కాలాల పాటు ఉండాల్సిన రోడ్డు కొద్ది రోజుల్లోనే నెర్రెలు వారి రోడ్డు పగుళ్లు ఏర్పడి ప్రజాధనం వృధా అయ్యే అవకాశం మెండుగా ఉంది. సీసీ రోడ్డు వేసి క్యూరింగ్ చేయకపోవడంపై కాలనీ వాసులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో వేసిన సీసీ రోడ్డుకు సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షించకపోవడం అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే కాంట్రాక్టర్ రోడ్డు వేసి క్యూరింగ్ చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. అంతకు ముందు సీసీ రోడ్డు వేయటం జరిగింది.దానికి కూడా రోడ్డు వేసి నీళు రెండు రోజులు పోసి ఆపివేయటం జరిగింది.ఎవరి ఇంటి ముందు వారే నీళు పోసుకుంటున్నారు.అలాగే రోడ్డుపై కట్టలు కూడా తీసుకుంటున్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ అత్యధిక సీట్లు గెలుపోందడంలో మంగళవారం ఉప్పల్ నియోజక వర్గం కాప్రా సర్కిల్ డాక్టర్ ఎఎస్ రావునగర్ డీవిజన్ లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నీరుకోండ సతీష్ బాబు అధ్వర్యంలో ఘనంగా సంభరాలు నిర్వహించి మిఠాయిలు పంచారు. ఈ సంధర్బంగా జమ్మిగడ్డ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలభిషేకం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పార్టీ సీనీయర్ నాయకులు టీజీకే మూర్తి,రాములు యాదవ్,సతీష్ కుమార్,నవీన్,నాయకులు ఎస్విరావు,అప్పారావు, శ్రీనివాస్,రమేష్, వెంకటేష్,బాలరాజు, అభిమానులు పాల్గోన్నారు.

## హైదరాబాద్ మజ్లీస్ పార్టీ అభ్యర్థి

# అసదుద్దీన్ ఘన విజయం

**మొదటి పేజీ తరువాయి** :ఐదోసారి ఏన్నికల్లో పోటీచేసిన అసదుద్దీన్ ఓవైసీ,ఈసారి 3,38,087 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ ఏన్నికల్లో మజ్లీస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీకి పార్లమెంట్ నియోజకవర్గంలోగల కార్వాన్, గోషామహల్,మలక్‌పేట్, చాంద్రాయ ణగుట్ట, యాకుత్‌పురా,చార్మినార్, బహదూర్‌పురా అసెంబ్లీ సెగ్మెంట్లనుంచి మొత్తం 6,61,987 ఓట్లను సాధించి, తన సమీప ప్రత్యర్థి అయిన బి.జె.పి. అభ్యర్థి కె. మాధవి లతమీద 3,38,087 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. అదేవిధంగా హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోగల ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లనుంచి బి.జె.పి. పార్టీ తరపున మొదటి సారిగా ఏన్నికల్లో పోటీచేసిన లతామా ఫౌండేషన్ చైర్మన్ కె. మాధవి లతకు మొత్తం 3,23,894 ఓట్లను సాధించి, మజ్లీస్ పార్టీ అభ్యర్థి చేతిలో ఘోరంగా ఓటమి పాలయ్యారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఏన్నికల్లో పోటీ చేసిన మహ్మద్ వలీఉల్లా సమీర్‌కు మొత్తం 62,962 ఓట్లను సాధించారు. అంతేగాక బి.ఆర్.ఎస్. పార్టీ తరపున ఏన్నికల్లో పోటీ చేసిన గడ్డం శ్రీనివాస్ యాదవ్‌కు మొత్తం 18,641 ఓట్లు వచ్చాయి. యుగ తులసీ పార్టీ అభ్యర్థి మేకల రఘుమారెడ్డికి 2,232 ఓట్లు వచ్చాయి. మిగతా అభ్యర్థులకు రెండు వందల లోపునుంచి వేయ్యిలోపు ఓట్లు పడ్డాయి. ఈసారి హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంనుంచి మొత్తం 30మంది అభ్యర్థులు ఏన్నికల్లో పోటీచేశారు. ఈ నియోజకవర్గంలో నోటాకు 2,906 ఓట్లు పడడం ఎంతో ఆశ్చర్యకరం. ఓట్ల లేక్కింపు అనంతరం హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఏన్నికల రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి ప్రత్యేకంగా,ఈ నియోజకవర్గం నుంచి అత్యధికంగా ఓట్లు సాధించిన మజ్లీస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీకు హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం ఏం.పి. గెలుపు ధృవీకరణ పత్రాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు..

# మల్కాజ్‌గిరిలో ఎగిరిన కాషాయం జండా

**మొదటి పేజీ తరువాయి** :4,706 ఓట్లు పోలయ్యాయి. ఇదిలా ఉండగా ఈ నియోజక వర్గంలో నోటా కు 13,168 మంది ఓటర్లు ఓట్లు వేయటం గమనించవలసిన విషయం. ఈటెల మెజారిటీ...3,91,475, ఈటెలకు వచ్చిన ఓట్లు :9,91,042, పట్నం సునీతకు :5,99,567 ఓట్లు రాగిడి ఆర్.ఎల్.ఆర్‌కు :3,00,486,

**స్వతంత్రులకు వచ్చిన ఓట్లు:** మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజక వర్గం నుంచి మొత్తం 22 మంది అభ్యర్థులు పోటీ చేయగా, అందులో బి.జె.పి, కాంగ్రెస్, బి.ఆర్.ఎస్, బి.ఎస్.పి, పోగా మిగిలిన స్వతంత్రులకు వచ్చిన ఓట్లు ఇలా ఉన్నాయి. ఇందులో, అప్పారావ్ కు 1,157 ఓట్లు, సి.హెచ్.రాజయ్య కు 720, పని కుమార్ కు 503, నర్ర సురేందర్ రెడ్డి కి 688, పి.సందీప్ కు 928, బి.దుర్గా ప్రసాద్ కు 776, నక్క యధీశ్వర్ కు 491, కంటే సాయన్నకు 536, చిరిపి రెడ్డి రమేష్ కు 982, టి.వెంకటేశ్వర్లు కు 6,731 ఓట్లు, డి.భిక్షపతి కి 1,803 , పరీక్షిత్తు రెడ్డికి 1,821, బి.సుధారానికి 1,063, భారత్ దర్శన్ కు 1,634 , ఎం.సంపత్ 1,134, రాజేష్ మిశ్ర కు 1,104, వైష్ణవి ప్రసాద్ కు 1,891 ఓట్లు, ఆర్.సురేందర్ సింగ్ కు 446 ఓట్లు వచ్చాయి.

**మీ విశ్వాసానికి తగినట్టుగా పనిచేస్తా: ఈటెల రాజేందర్** మల్కాజిగిరి ప్రజలు నా మీద ఉంచిన విశ్వాసానికి తగినట్టుగా పని చేస్తానని ఈటెల రాజేందర్ అన్నారు. తన గెలుపు పత్రాన్ని స్వీకరించటానికి మంగళవారం ఆయన హాలీలీమేరీ కళాశాల వద్దకు వచ్చిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం పోరాడుతామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి నిధులు తెచ్చి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాముల్యలవుతా మన్నారు. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలోని లోక్ సభ 17 సీట్లలో 8 సీట్లు గెలిచి ప్రభుత్వం తో సమానంగా నిలిచామన్నారు. దేశంలో 300 సీట్లు గెలిచి మోడీ దేశంలో మూడోసారి అధికారంలోకి రాబోతున్నారాన్నారు. స్వేచ్ఛ స్వతంత్రం – ప్రగతి ఆత్మగౌరవం కోసం ప్రజలు బీజేపీకి ఓటు వేశారు. తాను మల్కాజగిరి స్థానికుడినని,నా మీద విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కంటోన్మంట్ లో రోడ్డు సమస్య, చెరువుల పునరుద్ధరణ, యువతకు ఉపాధి, పేదలకు ఇళ్ళు , మేడ్చల్ జిల్లాలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, వారి నోట్లో నాలుకలా ఉంటానన్నారు.

## ఏ.పి.లో టి.డి.పి.కూటమి ఏన్నికల్లో సునామి సృష్టించడంపట్ల కె.డి. దినేష్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన లోక్‌సభ,అసెంబ్లీ ఏన్నికల్లో టి.డి.పి. కూటమి ఘన విజయం సాధించడంపట్ల మంగళవారం టి.డి.పి. రాష్ట్ర వాణిజ్య సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరి కె.డి. దినేష్ ఆధ్వర్యంలో ఏన్టీఆర్ ట్రస్ట్‌వద్ద జరిగిన విజయోత్సవ సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టి.డి.పి. కూటమికి రాష్ట్ర ప్రజలు భారీ మెజారిటీ తీర్పును ఇచ్చి,సి.ఎం.గా నారా చంద్రబాబు నాయుడుకు తగిన అవకాశం ఇవ్వడం ఎంతో అభినందనీయమన్నారు. నారా చంద్రబాబు నాయుడుమీద నమ్మకంతో,విశ్వాసంతో,అభివృద్ధితో ఆంధ్ర నవ నిర్మాణం గురించి ఇచ్చిన తీర్పుకు శుభకాంక్షలు తెలియజేస్తున్నట్లు,త్వరలో తెలంగాణ రాష్ట్రంలోకూడ మార్పు వస్తుందని ఆయన జోస్యం పలికారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్.. నేత విజయ్‌కుమార్ ముదిరాజ్,రాజేష్ గోగికార్, నరేష్ జైన్ తిరిగి టి.డి.పి. రాష్ట్ర జనరల్ సెక్రెటరి బక్కని నర్సింహులు సమక్షంలో తిరిగి టి.డి.పి. పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పి. నందకిశోర్, జైరాజ్ యాదవ్, సోమ శేఖర్,నీరజ్ వీర్, డి. గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టి.డి.పి.కూటమి భారీ విజయం సాధించడంపట్ల సంబరాలు జరుపుకున్న సి.ఆర్. స్వరూపరాణి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైకో జగన్ పాలనకు అంతం పలికి, ప్రజాస్వా మ్యానికి పట్టంకట్టి,టి.డి.పి. కూటమికి భారీ మెజారిటీని కట్టబెట్టిన తెలుగు జాతి ప్రజలకు,కొన్ని మీడియా ఛానళ్ళకు,పత్రికల యాజమాన్యానికి, కొన్ని యూ ట్యూబ్ ఛానళ్ళకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు టి.డి.పి. గ్రేటర్ హైదరాబాద్ మహిళా విభాగం సీనియర్ నాయకు రాలు సి.ఆర్. స్వరూపారాణి హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు మంగళవారం విజయనగర్‌కా లనీలో ఆమె ప్రత్యేకంగా కేక్‌ను కట్‌చేసి, అందరికి తినిపించి,టి.డి.పి.కూటమి తరపున విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వరూపా రాణి మాట్లాడుతూ ఐదేళ్ళ రావణాసుడి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లకల్లోలం అయిందని, సైకో జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలు,టి.డి.పి.కూటమి నేతలు,కార్యకర్తలు పడరాని కష్టాలు పడ్డారని, వారిని మానసి కంగా,శారీరకంగా వేధి ంపులకు గురిచేసిన వై.ఎస్. జగన్ నియంత పాల నకు రాష్ట్ర ప్రజలు అంతంచేసి, టి.డి.పి.కూటమికి పట్టంకటా ్టరని ఇది, అసలు సిసలైన ప్రజా విజయమని ఆమె పేర్కొ న్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన సి.ఎం.గా నారా చంద్రబాబునాయుడు పదవీ బాధ్యతలు స్వీకరించి, రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతారని ఆమె చెప్పారు.

## హైదరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో అసదుద్దీన్ ఓవైసీ గెలుపుపట్ల విజయోత్సవాలు జరుపుకున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంనుంచి మజ్లీస్ పార్టీ అభ్యర్థి,పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఐదోసారికూడ భారీ మెజారిటీతో గెలుపొందడంపట్ల మంగళవారం మాసబ్‌ట్యాంక్‌వద్ద కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ప్రత్యేకంగా పార్టీ కార్పొరేటర్లు,పార్టీ నేతలు,కార్యకర్తలతోకల్సి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. కార్వాన్ నియోజకవర్గంనుంచి మజ్లీస్ పార్టీ అభ్యర్థికి మొత్తం 1,08,509 ఓట్లు లభించాయని కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ తెలిపారు. బి.జె.పి. పార్టీకి కేవలం 59,722 ఓట్లు,కాంగ్రెస్ పార్టీకి 11,604 ఓట్లు,బి.ఆర్.ఎస్.కు 3671 ఓట్లు వచ్చాయని,కార్వాన్ నియోజకవర్గంనుంచి మజ్లీస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీకి 48,786 ఓట్ల భారీ మెజారిటీ లభించిందన్నారు.

## ప్రశాంతంగా హైదరాబాద్ పార్లమెంట్ ఎన్నికల

# ఓట్ల లెక్కింపు పూర్తి

**మొదటి పేజీ తరువాయి** :ఈ ప్రక్రియలో భాగస్వామ్యులైన అధికారులకు,సిబ్బంది అందరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఏన్నికల నిర్వహణకోసం ముందు జాగ్రత్తగా పకడ్బందిగా ఏర్పాట్లు చేపట్టామని,హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 22,06,654 మంది ఓటర్లు ఉండగా, కేవలం 46.08శాతం మేరకు పోలింగ్ నమోదు అయిందన్నారు. మంగళవారం జరిగిన ఓట్ల లేక్కింపులో మజ్లీస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీకి 6,61,987,బి.జె.పి. అభ్యర్థి కె.మాధవి లతకు, 3,23,894 ఓట్లు,కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మహ్మద్ వలీఉల్లా సమీర్‌కు 62,962 ఓట్లు,బి.ఆర్.ఎస్. అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్‌కు 18,641 ఓట్లు వచ్చాయన్నారు. ఈ ఏన్నికల్లో అసదుద్దీన్ ఓవైసీకి 3,38,087 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారని ఆయన తెలిపారు.

## జనసేనుడి గెలుపుతో షాద్‌నగర్‌లో సంబురాలు

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జూన్ 04): జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పిఠాపురం ఎమ్మెల్యేగా 70,534ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందడంపట్ల షాద్‌నగర్‌లో జనసైనికులు సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో నినాదాలు చేస్తూ ముఖ్యకూడలికి ర్యాలీగా వచ్చారు. అనంతరం ఒకరికొక్కరు స్వీట్లు తినిపించుకుంటూ బాణా పేల్చి సంబురాల్లో పాల్గొన్నారు. అనంతరం పలువురు జనసైనికులు మాట్లాడుతూ.. ఏపీ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని, నేడు కూటమి అధికారంలోకి వస్తుందంటే అది పవన్ కృషి ఫలితమేనన్నారు. జనసేన పోటీ చేసిన 21స్థానాల్లో 100శాతం స్ట్రైక్‌రేట్‌తో విజయం సాధించడం అంటే మామూలు విషయంకాదని, అది కేవలం ఒక్క పవన్ కళ్యాణ్‌కే సాధ్యమైందన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నతమైన స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్పుల రాజునాయక్, ఎండీ.అశ్రఫ్, పవన్‌నాయక్, పార్థు, నాగరాజు, దాసరి శ్రీను, బిచ్చునాయక్, జగన్‌నాయక్, అరవింద్, శ్రీకాంత్, అంజి, మహిపాల్, నాని, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అరుణమ్మ విజయంతో నేతల సంబురాలు

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జూన్ 04): పాలమూరు పార్లమెంట్‌లో బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన డీకే అరుణ అఖండ విజయం సాధించడంతో బీజేపీ నేతలు షాద్‌నగ ర్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు అందె బాబయ్య ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ముఖ్యకూడలికి తరలివచ్చి టపాసులు పేల్చి స్వీట్లు పంచి పెడుతూ ఒకరికొక్కరు తినిపించుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లాలో ప్రజలు బీజేపీకి పట్టం కట్టడం శుభ పరిణామమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే వ్యతిరేకతతో బీజేపీకి ఓటు వేశారని, ఆరు గ్యారంటీలు అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమిగతే పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కక్కునూరి వెంకటేష్‌గుప్త, మనోహర్‌రెడ్డి, హరిభూషణ్, తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRIC, AT: L.B. NAGAR**
**O.S. No. 342 OF 2024**

**Between:**
1. Smt. S. Nalini, W/o. Late. Sriramaneni Vijaya Prabhakar Rao, Aged about: 62 Years, Occ: Housewife, R/o. H.No. 9-6-21, SGR Colony, Champapet, Ranga Reddy District, Telangana State-500 079.
2. Dandamudi Harshitha, W/o. Dandamudi Tirumala Sai Prasad Choudary, D/o. Late. Sriramaneni Vijaya Prabhakar Rao, Aged about: 39 Years, Occ: Student, R/o. Plot No. 118, Vanasthali Hills, Vanasthalipuram, Ranga Reddy District, Telangana State-500 070.
3. S. Shashank Choudary, S/o. Late. Sriramaneni Vijaya Prabhakar Rao, Aged about: 34 Years, Occ: Student, R/o. H.No. 9-6-21, SGR Colony, Champapet, Ranga Reddy District, Telangana State-500 079.

**...PLAINTIFFS**

and

1. N. Srinivasulu, S/o. N. Narahari, aged about 57 years, Occ: Business, R/o. Plot No. 107, Phase-IV, Panchayatraj Colony, Near AMR Banquet Hall, Panchayatraj Colony, Karmanghat, Ranga Reddy Dislrict-500 079.
2. The Tahasiltiar, Saroor Nagar Mandal, Ranga Reddy District.
3. All Concerned **...DEFENDANTS**

To,
All concerned
That the general public are hereby informed that the plaintiffs herein filed the above suit for declaration to declare the plaintiffs are the legal heirs of the deceased Sriramaneni Vijaya Prabhakar Rao who died on 4-7-2023 in respect of the suit schedule 'B' & 'C' properties and half share of rights in respect of the Suit Schedule 'A' Property which are clearly shown hereunder.
That the above suit is posted on 12-6-2024 for appearance. Hence, in this regard if any person or persons having interest or objection whatsoever, then they may appear before the said Court at 10:30 AM on 12-6-2024 either personally or through an Advocate and submit their claims, otherwise, the matter will be decided exparte.

**SUIT SCHEDULE 'A' PROPERTY**
All that piece and parcel of the land bearing Plot No. 1003 admeasuring 600 Sq. Yards., in Survey Nos. 94,95,96, 97 and 103 situated at Almasguda Village, Saroor Nagar Mandal (now Balapur Mandal) Ranga Reddy District, Telangana State and bounded by: NORTH: 20' Wide Road, SOUTH: Plot Nos. 1001/A, EAST: 30' Wide Road, WEST: Plot No. 1004

**SUIT SCHEDULE 'B' PROPERTY**
All that piece and parcel of the land bearing Plot No. 07 admeasuring 164 Sq. Yards., in Survey Nos. 204, 205,206,207 and 209 (as per HMDA Survey Nos. 430, 431,325,427P and 429P) situated at **Kongara Khurd-"A"** Village, Maheshwaram Mandal, Ranga Reddy District, Telangana State and Bounded by: NORTH: 40' Wide Road, SOUTH: Open Area, EAST: 30' Wide Road, WEST: Plot No. 14.

**SUIT SCHEDULE 'C' PROPERTY**
All that piece and parcel of the land bearing Plot No. 111 admeasuring 300 Sq. Yards., in Survey Nos. 363,364, 365, 368, 369,370, 371, 372, 373, 377, 378, 379, 380, 381, 382, 386, 387, 388 & 389 in the layout known as **"GREEN TRAILS"** vide Permit and Sanction Layout No. 000074/LO/Plg/HMDA/2022 dated: 2-5-2022 in File No. 047782/ SMD/LT/ U6/HMDA/02082021 issued by the Metropolitan Commissioner, HMDA, situated at **Kongara Kalan Village,** Ibrahimpatnam Mandal, Ranga Reddy District, T.S. and bounded by: NORTH: Plot No. 110, SOUTH: Plot No. 112, EAST: 40' Wide Road, WEST: Plot No. 128.

By Order of the Court
**M/s. G. SUDHAKAR REDDY,**
Advocates
(TS.1843/1991)
Plot No. 131, Sai Ram Nagar Colony, Champapet, Hyderabad
Ph. 9848470673 (M)
Counsel for the Plaintiffs.

# కిషన్‌రెడ్డి గెలుపు మాదిగల గెలుపే

## మాదిగలకు ద్రోహం చేసిన పార్టీలను ఓడించాం.. కిషన్ రెడ్డిని గెలిపించాం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: దప్పు మల్లికార్జున్ మాదిగ ఎమ్మెస్పీ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి ఈ సందర్భంగా మాట్లాడుతూ కిషన్ రెడ్డి మాదిగ జాతికి ఆత్మబంధువే కాదు మూడు దశాబ్దాల దండోరా పోరులో భాగస్వామి. కిషన్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు, కష్టపడ్డ నాయకులకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ తరుపున ధన్యవాదాలు తెలిపారు. కిషన్ రెడ్డి గెలుపును హర్షిస్తూ ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో పార్సిగుట్ట ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయం దగ్గర బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుతూ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజెవైఎం బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షులు లడ్డు, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు కట్ట శంకర్ మాదిగ, గజ్జల రాజశేఖర్ మాదిగ, తుమ్మల శివప్రసాద్ మాదిగ, మహేందర్ మాదిగ, దప్పు మహేష్ మాదిగ, అమ్ముగూడెం దశరథ మాదిగ, నిఖిల్ అబ్బు, దీపక్, సాయి వనమాల శ్రీనివాస్, మనోహర్, రజరపు ప్రవీణ్ మాదిగ, మొదలగు నాయకులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ ఎంపీగా గెలుపొందిన మల్లు రవికి అభినందనలు తెలియజేసిన గంజి శ్రీనివాస్ నేత



హైదరాబాద్, మేజర్ న్యూస్: నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందిన మల్లు రవికి టీపీసీసీ వివర్సల్ ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్ నేత అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గంజి శ్రీనివాస్ నేత మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మల్లు రవ ఎంత కృషి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు పథకాలు అమలు చేయడంలో భాగంగా రేషన్ కార్డులు జారీకి సమయం లేకుండానే పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో లబ్ధిదారులకు వైట్ రేషన్ కార్డులు ప్రభుత్వం జారీలు చేయలేకపోయిందన్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోయినప్పటికీ వైట్ రేషన్ కార్డు జారీ చేయనప్పటికి అన్ని వర్గాల ప్రజలకు ఐదు లక్షల రాజు ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచుతూ అందరికి వర్తింపజేయడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని అన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరుగుతుందన్న ఆవేదనతో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఆరు గ్యారెంటీల్లో మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో బస్సు రవాణా సౌకర్యం, 2 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇవ్వడం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకం వర్తింపజేయడం, ఐదు లక్షల నుండి 10 లక్షల రూపాయలకు రాజు ఆరోగ్యశ్రీ పథకం పెంచడం, ఇందిరమ్మ ఇల్లా లబ్ధిదారులకు మహిళలకు ఐదు లక్షల రూపాయలు వర్తింపజేయడం లాంటి పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. ఆరో పథకాన్ని ఎన్నికల కోడ్ ఉన్నందున పరిగణలోకి తీసుకోలేరని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసి ప్రజల సంక్షేమాన్ని కృషి చేసిందన్నారు. అయితే పేదలను పట్టించుకోని భారత రాష్ట్ర సమితి నాయకులు ఆరు గ్యారెంటీలను అవమానపరిచే విధంగా మాట్లాడుతున్నారని, వారు మాట్లాడిన మాటలకు బహుమతిగా ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ కి బుద్ధి చెప్పారని ఆయన అన్నారు.

## ఈటల భారీ విజయంతో ఆల్వాల్ బీజేపీ శ్రేణుల్లో అంబరాన్నంటిన సంబరాలు






ఆల్వాల్, మేజర్ న్యూస్ : మల్కాజ్గిరి నియోజక వర్గ పార్లమెంట్ అభ్యర్థి గా ఈటల రాజేందర్ భారీ మెజారిటీ తో ఘనవిజయం సాధించడం తో ఆల్వాల్ లో బీజేపీ శ్రేణుల సంబరాలు అంబరాన్ని తాకాయనందం అతిషయోక్తి కాదు..తెలంగాణ రాష్ట్రం లో అతిపెద్ద నియోజక వర్గమైన మల్కాజ్గిరి నియోజక వర్గం లో ఉన్న సిగ్మెంట్ల లోని అన్నివర్గాల ప్రజలు పోయిన సారి కాంగ్రెస్ ఎమ్. పి. గా.ప్రస్తుతం ముఖ్య మంత్రి గా ఉన్న ఏనుముల రేవంతన్న రెడ్డి కి అవకాశం ఇవ్వగా, ఈసారి బిజెపిని హక్కున చేర్చుకున్నారు. భారీ మెజారిటీ తో ఈ టలను గెలిపించడం తో ఆల్వాల్ లోని 133 మచ్చబోల్లారం గోపాలనగర్ లో బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. బీజేపీ సీనియర్ నాయకులు దండుగుల వెంకటేష్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించడం జరిగింది. సంబరాల్లో భాగంగా బాణాసంచాలు పేల్చారు అందరికి మిఠయిలు పంచారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ యాదవ్, ప్రదీప్ కుమార్, సుజాత మోయ్యి, శ్రీకాంతా చారీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రైమాసిక ఫలితాలలో అత్యధిక లాభాలను ఆర్జించిన సలాసర్ టెక్నో ఇంజినీరింగ్ లిమిటెడ్

SALASAR
Building a stronger future

సోమాజిగూడ/మేజర్ న్యూస్: సలాసర్ టెక్నో ఇంజనీరింగ్ లిమిటెడ్ వన్ స్టాప్ ఇంజనీరింగ్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సొల్యూషన్ ప్రొవైడర్. కంపెనీ రైల్వే మరియు పవర్ రంగాలకు టర్న్‌కీ ఈ .పి.సి సేవలను అందించడంలో నిమగ్నమై ఉంది మరియు టెలికాం టవర్లు, మోనోపోల్స్ మరియు ఇతర భారీ ఉక్కు నిర్మాణాల రూపకల్పన మరియు తయారీలో కూడా నిమగ్నమై ఉంది. ఫలితాలపై వ్యాఖ్యానిస్తూ, సలాసర్‌సైడ్ యొక్క నిర్వహణ బృందం, "క్యూ4 లో 35% కి పైగా వృద్ధి నీ నమోదు చేసినట్లు తెలిపారు. ఫై.వై 24 కోసం తమ వ్యాపారం మరియు ఆర్థిక పనితీరును పంచుకోవడానికి సంతోషిస్తున్నామనీ తెలిపారు.తమ ప్రస్తుత ఆర్డర్ బుక్ ది రూ. 24,600 ఎం.ఎన్ క్లయింట్ విశ్వాసాన్ని ప్రదర్శిస్తుంది మరియు భవిష్యత్ వృద్ధికి బలమైన పునాదిని ఏర్పరుస్తుంది. రైల్వే, పవర్ మరియు టెలికాం రంగాలలో ఉన్న అధిక డిమాండ్ మా పరిష్కారాల ప్రభావాన్ని హైలైట్ చేస్తుంది మరియు మా వ్యూహాత్మక దృష్టికి అనుగుణంగా స్థిరమైన వృద్ధిని అనుమతిస్తుంది.ఈ సముపార్జనతో సలాసర్ ప్రత్యేక ప్రయోజనాలను పొందుతుంది, సలాసర్ యొక్క మార్కెట్ ఉనికిని పెంపొందించడం, దాని సేవా పోర్ట్‌ఫోలియోను విస్తరించడం మరియు మెరుగైన సామర్థ్యం మరియు లాభదాయకత కోసం కార్యాచరణ సినర్జీలను నడపడం. ఈ.ఎం.సి, భారతదేశం మరియు విదేశీ మార్కెట్‌లో విజయవంతమైన భారీ స్థాయి ప్రాజెక్ట్ డెలివరీలకు ప్రసిద్ధి చెందింది, పవర్ ట్రాన్స్‌మిషన్ మరియు సబ్‌స్టేషన్ విభాగాలలో సలాసర్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది

## కవుల 'ఊహల వేదిక'ను అక్షరీకరించిన 'ఏనుగు'




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : కవి ఏనుగు నరసింహారెడ్డి యాదాద్రిభువనగిరి జిల్లా కల్లోనికుంట గ్రామానికి చెందినవారు 6.4.1968న జన్మించారు.తల్లిదండ్రులు ఏనుగు లక్ష్మమ్మ,కృష్ణారెడ్డి.సమాంతర స్వప్నం, నేనే, మట్టిపాట, కొత్తపలక,హైద్రాబాద్ విషాదం, మూలమలుపు, అంతరంగం, తెలుగు రాష్ట్రాల రెవెన్యూ వ్యవస్థ, నిన్ననేడురేపు, సమాహార,గుర్రం జాషువా కవిత్వం డిలాన్ థామస్ కవిత్వంలో, బాల్యం, తెలుగుహిందీ జాతీయోద్యమగీతాలు, తెలంగాణ రుబాయిలు,అసఫ్‌జాహీ సంస్థానం విలీనగాథ, నీడల దృశ్యం, పూలపూలవాన, ఊహలవేదిక–పుస్తకాలను 'ఏనుగు'వెలువరించారు.మూలమలుపు కవిత్వం, కొత్తపలక కవిత్వం పుస్తకాలు ఇంగ్లీషులోకి అనువాదం అయ్యాయి.ఊహల వేదిక –ఆధునిక కవిత్వవిమర్శ పుస్తకంలో 62 వ్యాసాలు ఉన్నాయి.కొండపల్లి నిహారిణి, దాసోజు లలిత, పెరుమాళ్ళఆనంద్,గజవెల్లి,శాంతికృష్ణ,జాషువా,సినారె తదితర కవుల కవిత్వంపై వ్యాసాలు ఉన్నాయి.తెలంగాణ విశిష్ట సాంస్కృతిక శోభ, ఇష్టకవన సమూహాలు..తదితర వ్యాసాలు ఈ పుస్తకంలో ఉన్నాయి.డా.సినారె సాహితీపురస్కారాన్ని అందుకున్న డా.ఏనుగు కు అభినందనగా సృజనసాహితీ 'ఏనుగు' రచించిన 'ఊహల వేదిక'పుస్తకాన్ని తీసుకురావడం విశేషం!కవుల 'ఊహల వేదిక'ను అక్షరీకరించిన 'ఏనుగు' అభినందనీయుడు!

### ఈటల గెలుపు పట్ల బిఎన్‌రెడ్డినగర్‌లో బిజెపి భారీ ర్యాలీ - సంబురాలు

#### కార్యకర్తలు, కాలనీల వాసులకు మిఠాయిలు తినిపించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః మల్కాజ్‌గిరి బిజెపి ఎంపిగా ఈటెల రాజేందర్ ఘన విజయం సాధించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు బిఎన్‌రెడ్డినగర్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ఎస్‌కెడినగర్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ర్యాలీ పటాసులు కాలుస్తు సాగర్ రహదారి బిఎన్‌రెడ్డినగర్ చౌరస్తా వరకు సాగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి స్వయంగా కార్యకర్తలు, కాలనీల వాసులకు మిఠాయిలు తినిపించి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీని గెలిపించుకోవడం కోసం ప్రతి ఒక్క బిజెపి కార్యకర్తతో పాటు కాలనీ వాసులు కూడా ముందుకు రావడం సంతోషదాయకమన్నారు. మల్కాజ్‌గిరి ఎంపిగా ఉద్యమ నేత ఈటెల రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు కష్టపడిన కార్యకర్తలు, ఓట్లు వేసిన కాలనీ వాసులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, డివిజన్ బిజెపి అధ్యక్షులు కొంతం నవకిషోర్‌రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ విష్ణువర్ధన్‌రావు, దాసాంజనేయ స్వామి ఆలయ కమిటి చైర్మన్ రాజిరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, చిత్రాంజన్, శ్రీశైలం, మల్లారెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షులు రవిశంకర్, పార్టీ నాయకులు నారాయణరావు, బొమ్మ రఘురామ్‌నేత, నరసింహారెడ్డి, శ్రీదర్‌రావ, ప్రేమ్‌నాద్, కల్లు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# చేవేళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కొండా గెలుపుతో సంబరాలు





బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 04): భారీ మెజార్టీతో చేవెళ్ల పార్లమెంట్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుతో బడంగ్పేట్ లో నియోజకవర్గ ఇన్చార్జి అందేల తోపాటు పలువురు బిజెపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.బడంగ్పేట్ కార్పొరేషన్ లో బాణాసంచా కాల్చిన నేతలుతెలంగాణ సహా దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభంజనం సృష్టించటంతో మహేశ్వరం నియోజకవర్గంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు ఆధ్వర్యంలో సంబరాలు మిన్నంటుకున్నాయి. బడంగ్పేట్ కార్పొరేషన్ నాదర్ గుల్ కార్పొరేటర్, మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ర్యాలీ తీసి బాణాసంచా కాల్చారు. ఈసందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ... ఆరు గ్యారంటీలను ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజానికి సీఎం రేవంత్ రెడ్డి పాలనపై నమ్మకం లేదన్నారు. ఈ ఎన్నికలు రెఫరెండం అన్న రేవంత్ రెడ్డి.. ఇన్చార్జిగా ఉన్న చేవేళ్ల పార్లమెంటులో బీజేపీ భారీ మేజార్టీతో దూసుకెళ్తుందిన్నారు. రాజీనామా చేయకుంటే ఇచ్చిన హామిలను వెంటనే అమలు చేయాలని అందెల శ్రీరాములు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, కన్వీనర్ ఎల్మేటి దేవేందర్ రెడ్డి, అధికార ప్రతినిధి రాజశేఖర రెడ్డి, అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కార్పొరేటర్లు నిమ్మల సునీతా శ్రీకాంత్ గౌడ్, రాజమోనిరాజు, పున్న భిక్షపతి, మంత్రి మహేష్ ముదిరాజ్, తోట ప్రతాప్ రెడ్డి, అరవింద్ రెడ్డి, బీజేవైఎం నాయకులు రాఘువేందర్, ఆర్. రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జంగారెడ్డి, బాలాపూర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గుండె నాగార్జున బాబు, అరవింద్, కళ్లెం లక్ష్మారెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, మల్లేష్, రవికాంత్ గౌడ్, పెద్దయ్య, అమరేందర్ రెడ్డి సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## మల్లు రవి గెలుపుపట్ల అప్పారెడ్డిపల్లిలో కాంగ్రెస్ నాయకుల సంబురాలు



మాడ్గుల, మేజర్న్యూస్ (జూన్ 04): నాగర్కర్నూల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్లు తోట చంద్రయ్యయాదవ్, పల్లేటి జంగమ్మయాదయ్యల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు స్థానిక రాజీవ్గాంధీ విగ్రహం ఎదుట మాడ్గుల – దొడ్లపహాడ్ రహదారిపై బాణాసంచా కాల్చి కాంగ్రెస్కు, సోనియా, రాహుల్గాంధీ, సిఎం రేవంత్రెడ్డిలకు అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అప్పారెడ్డిపల్లి గ్రామపంచాయతి తాజా మాజీ కోఆప్షన్ సభ్యులు కాస సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, సత్తిరెడ్డి, వడ్డె యాదయ్య, ఉడుతల లాలయ్యగౌడ్, ఉడుతల శ్రీనుగౌడ్, కాస శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రధాని మూడవ సారి గెలుపొందడం శుభపరిణామం : కౌన్సిలర్ ఆదిత్యరెడ్డి



గండిపేట్, మేజర్న్యూస్ (జూన్ 04) : దేశ ప్రధానిగా నరేంద్రమోడీ మూడవ సారి కావడం శుభపరిణామమని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆదిత్యరెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల ఫలితాల ప్రకటన నేపథ్యంలో ప్రధాని మోడీ, చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడిగా కొండా విశ్వేశ్వర్రెడ్డిలకు ఓటు వేసిన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ చరిత్రలోనే భారీ మెజారిటీతో బీజేపీపార్టీ అధికారంలోకి రావడం చాలా గొప్ప విషయమని అన్నారు. ప్రధాని మోడీ చరిష్మాతో ఇటు చేవెళ్ల పార్లమెంట్తో పాటు దేశంలోని అన్ని ప్రాంతాల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని వెల్లడించారు. బీజేపీ ఆధ్వర్యంలో ప్రపంచంలోనే భారతదేశం కీలకం కానుందని చెప్పారు. ప్రధాని మోడీ సారధ్యంలో దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు తిరిగి మోడీ నాయకత్వాన్నే కోరుకుంటున్నారని స్పష్టమైందన్నారు.

## మూడోసారి ప్రధానిగా మోడీ..

★మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 04):మూడోసారి అతిపెద్ద పార్టీగా బీజేపీది, మూడోసారి ప్రధానిగా మోదీ విజయ్ సాదించినందుకు బడంగ్పేట్ సీనియర్ నాయకుడు మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన శంకర్ రెడ్డి సంతోషాన్ని వ్యక్తపరిచారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి మూడోసారి అతిపెద్ద పార్టీగా, మూడోసారి ప్రధాని మోడిగా అదే విధంగా చేవెళ్ల పార్లమెంట్ కొండ భారీ మెజార్టీతో గెలవడంతో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...1970 తర్వాత ఒక పార్టీ 10ఏళ్లకు పైగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన పార్టీ లేదు. కానీ బీజేపీ మాత్రమే 50 ఏళ్ల తర్వాత చరిత్ర ను తిరగరాసింది. ఇప్పుడు కూడ సింగిల్ లార్జెస్ట్ పార్టీ బీజేపీ మాత్రమే అన్నారు.బీజేపీ కి 243 వస్తె దాని దరిదాపుల్లో కాదు సగంలో కూడ ఏది లేదు. కాంగ్రెస్ కి అల్లంత దూరాన 98 దగ్గర ఉంది. ఎన్డీఏ 298 ఉంది. 50 ఏళ్ల రికార్డు ను బద్దలు కొట్టిన మోడీ కి ,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు రామిడి చంద్రశేఖర్ రెడ్డి, రాం రెడ్డి కార్యకర్తలు, అభిమానులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన తెలుగు తమ్ముళ్ల సంబురాలు



షాద్నగర్, మేజర్ న్యూస్ (జూన్ 04): ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశంపార్టీ అఖండ మెజార్టీతో విజయం సాధించడంపట్ల షాద్నగర్ పట్టణంలో తెలుగు తమ్ముళ్లు అంబరాన్నంటే రీతిలో సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫరూఖ్నగర్ మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ముఖ్యకూడలికి చేరుకొని బాణా సంచాకాల్చి స్వీట్లు తినిపించుకున్నారు. చంద్రబాబునాయుడి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పరుగులు పెట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గంధం ఆనంద్, వెంకటయ్యగౌడ్, హన్మారి వెంకటయ్య, భాస్కర్గౌడ్, కందూరి అంజయ్యగౌడ్, అప్పన్నగారి భాస్కర్రెడ్డి, భూపతిరెడ్డి, రమేష్, సాయికుమార్, శ్రీను, అనంతయ్య, బక్కని శ్రీను, ఎంసీ రాజు, బక్కని కృష్ణయ్య, యాదయ్య, లింగారం రమేష్, నర్సింహులు, రవి, అశోక్గౌడ్, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో కాంగ్రెస్ సంబరాలు





ఆమనగల్లు, మేజర్ న్యూస్ ( మే 04) నాగర్ కర్నూల్ ఎంపీగా మల్లు రవి విజయం సాధించడం పట్ల మంగళవారం ఆమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై బాణసంచాలు కాల్చి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ లో కాంగ్రెస్ విజయం ప్రజా విజయంగా కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు వస్పులజంగయ్య, గుర్రం కేశవులు, గాజుల శ్రీను, ఖాదర్, శ్రీను, పురుషోత్తం, శేఖర్, కుమార్ గౌడ్. యాదయ్య. మైసయ్య. అయోధ్య. సత్యం. బాబా. వెంకటయ్య. కుమార్. శ్రీను. వెంకటేష్. నర్సింహా. జలాల్. అంజద్. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి సంబురాలు



మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 4)ః కేంద్ర పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అత్యధిక మెజార్టి సాధించి 3వ సారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడంతో అలాగే చెవేళ్ల పార్లమెంట్ బిజెపి సభ్యులు కొండా విశ్వేశ్వర్రెడ్డిని అత్యధిక మెజార్టితో గెలిచిన సందర్భంగా మణికొండ మున్సిపల్లోని బిజెపి పార్టీ నాయకులు, మున్సిపల్ వైస్చైర్మన్ కె.నరేందర్రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు బీరప్ప, మున్సిపల్ వైస్ చైర్మన్ కె.నరేందర్రెడ్డి, అంజన్కుమార్, సిద్దప్ప, రాఘవరెడ్డి, యాదయ్య, వేణు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో టిడిపి కూటమి విజయంతో సంబరాలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 04)ఆంధ్రప్రదేశ్ లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఘనవిజయం సాధించడం పట్ల టిడిపి నాయకులు మంగళవారం ఆమనగల్లు పట్టణంలో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి జెండాలు చేతబూని పట్టణంలోని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి బానసంచాలు కాల్చి, స్వీట్లు పంచి పెట్టి చంద్రబాబుకు అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి, కల్వకుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ యాదిలాల్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వైసిపిఅరాచక, నియంత పాలనకు చరమగీతం పాడి ఆ రాష్ట్ర ప్రజలు గుణపాఠం చెప్పారన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి ప్రజలు చరిత్ర సృష్టించారని ఆయనకొనియాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కండే భాస్కర్, రాములు, కుమార్ గౌడ్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి హాయంలో కల్వకుర్తి సమగ్రాభివృద్ధి



▶▶ నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్ గెలుపుకు కృషిచేసిన ఎమ్మెల్యే, ప్రజలు, పార్టీ శ్రేణులందరికి కృతజ్ఞతలు ▶▶ మహబూబ్‌నగర్ పార్లమెంట్ ప్రజలు వంశీచంద్‌రెడ్డి సేవలను పొందలేకపోవడం బాదాకరం ▶▶ ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 04): ప్రజాసమస్యల పరిష్కారానికి అహర్నిషలు కృషిచేసే నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిల హాయంలో కల్వకుర్తి నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి నోచుకుంటుందని మాడ్గుల ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్ అన్నారు. నాగర్‌కర్నూల్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ గెలుపుకు రాత్రింబవళ్ళు కష్టించి పనిచేసిన కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. మంగళవారం వెలువడ్డ లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో డాక్టర్ మల్లు రవి భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల పాండుగౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తలకొండపల్లి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదానికి గురైె గాయాలను సైతం లేకచేయకుండ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు పాటుపడ్డారని తెలిపారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానంలో ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి సేవలను అక్కడి ప్రజలు వినియోగించుకోలేకపోవడం బాదాకరమని పాండుగౌడ్ పేర్కొన్నారు. అదేవిధంగా కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమికి సైతం అనుకున్న మెజార్టీని ఇవ్వలేని దేశప్రజలు బిజెపి నేతృత్వంలో ఎన్.డి.ఎ ప్రభుత్వ నియంత పాలనను మరో ఐదేండ్లు భరించకతప్పదం లేదని ఆయన పేర్కొన్నారు. ఏది ఏమైనా నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ గెలుపుకు కృషిచేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలందరికి మరోమారు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పాండుగౌడ్ వివరించారు.

# దేశప్రజలంతా నరేంద్రమోడీ పాలననే కోరుకుంటున్నారు

▶▶ కేంద్రంలో ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టనున్న బిజెపి ప్రభుత్వం ▶▶ డి.కె అరుణ గెలుపు పట్ల అన్నెబోయిన్‌పల్లిలో బిజెపి నాయకుల సంబురాలు ▶▶ బిజెపి మాడ్గుల మండల ఉపాధ్యక్షులు ఆమనగంటి నరోత్తమ్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 04): దేశప్రజలంతా ప్రధాని నరేంద్రమోది నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారనేందుకు 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని భారతీయ జనతాపార్టీ మాడ్గుల మండల ఉపాధ్యక్షులు ఆమనగంటి నరోత్తమ్‌రెడ్డి అన్నారు. 370 ఆర్టికల్, త్రిబుల్ తలాక్ రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలతో పాటు దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న భవ్య రామమందిర నిర్మాణం పూర్తిచేసిన నరేంద్రమోది ప్రభుత్వ పనితీరుకు ప్రజలంతా పట్టంగట్టడంతో కేంద్రంలో ముచ్చటగా మూడోసారి ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానంలో బిజెపి అభ్యర్థినీ డి.కె. అరుణ విజయం సాధించడం పట్ల అన్నెబోయిన్‌పల్లి గ్రామంలో మంగళవారం రాత్రి బిజెపి మండల ఉపాధ్యక్షులు నరోత్తమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం నరోత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి సంక్షేమ పథకాలను అమలుచేసి ప్రపంచదేశాలకు ఆదర్శంగా నిలువనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్‌లో డి.కె అరుణ గెలుపుకు కృషిచేసిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీశైలం గౌడ్, మట్ట సాలయ్య, ఎర్కల మల్లేష్, నర్సింహ్మా, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# కౌండిన్య పొదుపు సంఘం మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



షాబాద్ మేజర్ న్యూస్ :షాబాద్ మండల పరిధిలోని నాగర్ కుంట గ్రామానికి చెందిన కలాల్ కిష్టప్ప గౌడ్ (52) సోమవారం అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న షాబాద్ మండల కౌండిన్య పొదుపు సంఘం సభ్యులు మరియు గౌడ సంఘం సభ్యులు కిష్టప్ప కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, షాబాద్ మండల గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో కౌండిన్య పొదుపు సంఘం వారు 10,000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కౌండిన్య పొదుపు సంఘం వారు మాట్లాడుతూ... షాబాద్ మండలంలోని గౌడ కుటుంబాలన్నింటికీ అండగా నిలుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య పొదుపు సంఘం సభ్యులు, షాబాద్ గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై విరిగిన చెట్టు

–3గంటల పాటు వాహనాల రాకపోకలకు అంతరాయం



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 4) ఃచేవెళ్లలో మంగళవారం సాయంత్రం ఈదురుగాలుల బీభత్సం సృష్టించడంతో మండల పరిధిలోని మీర్జగూడ స్టేజీ వద్ద పెద్ద మర్రి చెట్టు విరిగిపడటంతో వికారాబాద్, పరిగి, తాండూరు, హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సుమారు 3గంటల పాటు రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ అంతరాయం కూడా ఏర్పడింది. విషయం అందుకున్న పోలీస్, ట్రాఫిక్ సిబ్బంది చెట్టు విరిగిన స్థలానికి వెళ్లి జేసీబీ సహాయంతో చెట్టు పక్కకు తొలగించి వాహనాలు రాకపోకలను పునరుద్ధరించారు.

# జల్ పల్లిలో బీజేపి సంబరాలు





జల్ మల్లి, మేజర్ న్యూస్ (జూన్ 04):తెలంగాణ సహా దేశవ్యాప్తంగా బీజేపి ప్రభంజనం సృష్టించడంతో మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జల్ పల్లి మున్సిపాలిటీ బీజేపి నాయకులు సంబరాలు చేసుకున్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ జల్ పల్లి గ్రామం సహా శ్రీరామ కాలనీలో బిజెపి నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలు మాటలకే తప్ప,చేతలకు లేవని అన్నారు. బీజేపి ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మి గెలిపించుకున్నారని ధీమా వ్యక్తం చేశారు.అలాగే చేవెళ్ల పార్లమెంటులో బీజేపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.రాబోయే రోజులలో తెలంగాణలో బీజేపి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు.కాంగ్రెస్, బిఆర్ఎస్ మోసపూరిత మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలన్నారు బిజెపి నాయకులు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి బీజేవైఎం జనరల్ సెక్రెటరీ గౌర మురళి,గొరిగే మల్లేష్,షేర్ సింగ్ యోగి, దూడల శేఖర్,ఈరంకి నర్సింగ్ రావు,ఎం శ్రీకాంత్,గొరిగే శ్రీకాంత్,గౌర మురళీకృష్ణ,నర్సింగ్,రమేష్ పూరి,మహదేవ్, మండప్ప,బాలాజీ,బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు సందర్భంగా సర్దార్ నగర్,మన్‌మర్రి గ్రామంలో సంబరాలు



షాబాద్ మేజర్ న్యూస్ :షాబాద్ మండల కేంద్రంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపొందిన సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి బ్యాండ్ మేళాల మధ్య బిజెపి నాయకులు అనంతరం మండల కేంద్రంలోని చౌరస్తాలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ.. గతంలో షాబాద్ లో బిజెపి పార్టీ బలహీనంగా ఉండేది కానీ బిజెపి పార్టీ నాయకుల కార్యకర్తల దృఢ సంకల్పంతో పార్టీ రోజురోజుకు బలపడుతూ వచ్చిందని, అసెంబ్లి ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి రత్నం స్వల్ప ఓట్లతో ఓటమిని చవిచూశాడని, అయినప్పటికీ నాయకులు కార్యకర్తలు ఏమాత్రం కృంగిపోకుండా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేశారు అని అన్నారు దాని ఫలితమే ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందడానికి కారణమయ్యిందన్నారు అదేవిధంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మంచితనం ఆపదలో ఆదుకునే గుణం సేవాగుణం కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలుపుకి దోహదపడ్డాయి అన్నారు.

# శంకర్‌పల్లిలో బిజెపి నాయకుల సంబరాలు

చేవెళ్ల పార్లమెంటు కొండ విశ్వేశ్వర్ రెడ్డికి భారీ మెజార్టీ రావడంతో సంబరాలలో బీజేపీ నాయకులు





శంకరపల్లి మేజర్ న్యూస్( జూన్ 4) శంకర్పల్లి మున్సిపల్ మరియు మండల కేంద్రాలలో బిజెపి నాయకులు సంబరాలు నిర్వహించారు. చేవెళ్ల పార్లమెంటు స్థానానికి బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి భారీ మెజార్టీ రావడం పట్ల బీజేపీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. శంకర్పల్లి చౌరస్తాలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా బీజేపీ ని పటిష్టం చేస్తామని బీజేపీ నాయకులు తెలిపారు.బీజేపీ పార్టీ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళ అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 04):మహిళ అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం. మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామంలో నివాసం ఉంటున్న ఉత్తం సింగ్ రెండు నెలల క్రితం పశ్చిమ నుండి జీవనోపాధి కోసం కుటుంబ సభ్యులతో కలిసి తుక్కుగూడకు వలస వచ్చారు. అతను అతని భార్య పూజ పహరి 23 సంవత్సరాలు, అతని కుమారుడు ఐదు సంవత్సరాలు.తుక్కుగూడలో నివాసం ఉంటూ పని చేసుకుంటున్నారు.ఈనెల 3న 8:30 గంటలకు ఉత్తమ్ సింగ్ అతని భార్య పూజను మందలించి,రాత్రి భోజనం చేసి నిద్రపోయారు.ఈనెల 4న ఉదయం 4 గంటలకు ఉత్తం సింగ్ నిద్రలేచి చూడగా అతని భార్య, కుమారుడు కనిపించలేదు. దీంతో అతను అతని భార్య గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువుల వద్ద వెతికిన ఫలించలేదు. కావున తగు చర్యలు తీసుకోవాలని పహాని షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బిజెపి అభ్యర్థుల గెలుపు-తెలంగాణ అభివృద్ధికి మలుపు

- దేశం కోసం ధర్మం కోసం బిజెపి
- ప్రపంచానికి పెద్దన్న ప్రధాని మోడీయే
- ప్రజా సమస్యలపై అవగాహన ఉండి పార్లమెంట్‌లో గళమెత్తే మేధావులు ఎంపీలుగా గెలుపొందారు
- రాష్ట్ర అభివృద్ధికి సర్వతో ముఖాభివృద్ధి కృషి చేసేది బిజెపియే
- రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి కార్యదర్శి చెన్నమనేని ప్రవంతి









హైదరాబాద్, మేజర్ న్యూస్: పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం నుండి బిజెపి ఎంపీలుగా గెలుపొందిన నాయకులు సమాజం సమాజ హితం కోసం కృషి చేసేవారని రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి కార్యదర్శి చెన్నమనేని ప్రవంతి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ నుండి గెలుపొందిన పలువురు బిజెపి ఎంపీలను చెన్నమనేని ప్రవంతి కలిసి అభినందనలు తెలిపారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మెదక్ ఎంపీగా గెలుపొందిన ఎం రఘునందన్ రావు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్, సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎంపీగా బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు గెలుపొందిన డీకే అరుణ, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందిన ఈటల రాజేందర్, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యునిగా గెలుపొందిన ధర్మపురి అరవింద్, అదిలాబాద్ ఎంపీగా గెలుపొందిన గోడెం నగేష్ లను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చెన్నమనేని ప్రవంతి మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం పనిచేసేది భారతీయ జనతా పార్టీ మాత్రమేనని, భారతీయ జనతా పార్టీలో క్రియాశీల కార్యకర్తగా ప్రారంభమైన తన జీవితం రెండుసార్లు దేశ ప్రధానిగా హ్యాట్రిక్ ప్రధానమంత్రిగా కొనసాగబోతున్న నరేంద్ర మోడీ ప్రపంచానికే పెద్దన్నగా అన్ని దేశాలు గౌరవిస్తున్నాయని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం నుండి గెలుపొందిన ఎనిమిది మంది బిజెపి ఎంపీలు గడమెత్తే నాయకులుగా పార్లమెంట్ లో రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేసే వారేనని, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి కంకణబద్ధులై పనిచేస్తారని చెన్నమనేని ప్రవంతి అభిప్రాయపడ్డారు.



కాప్రా,మేజర్ న్యూస్..మలక్ పేట కేర్ హస్పటల్ లో చిక్సిత పోందుతున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు చెప్పాలా లతారెడ్డి ని మంగళవారం ఉప్పల్ ఎంఎల్ఎ బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్బంగా అమెకు ధైర్యంగా ఉండాలని,అర్ధిక పరంగా తాము ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలిపారు. అమెను పరామర్శించిన వారిలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాయనం గోపాల్, అలెగ్జాండర్,రాములు,ఎక్కటీ పద్మ లు ఉన్నారు.

# బిఎన్‌రెడ్డినగర్‌లో తెలుగు తమ్ముళ్ల సంబురాలు

- బిఎన్‌రెడ్డినగర్ నుంచి వనస్థలిపురం వరకు ర్యాలీ
- పనామా చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు
- కార్యకర్తలు, కాలనీ వాసులకు మిఠాయిలు పంచిన గద్దె విజయ్‌నేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి విజయం సాధించడం పట్ల బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో తెలుగుతమ్ముళ్లు సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎన్‌రెడ్డినగర్ నుంచి వనస్థలిపురం వరకు తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి పనామా చౌరస్తాలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కార్యకర్తలు, కాలనీల వాసులకు గద్దె విజయ్‌నేత మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత మాట్లాడుతూ బడుగుబలహీనవర్గాలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పని చేసే తెలుగుదేశం నాయకత్వంలోని కూటమి ఆంధ్రప్రదేశ్‌లో విజయం సాధించడం హర్షణీయమని, తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాబోయే రోజుల్లో స్వర్ణాంధ్రగా మారడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవినేని చక్రి, భాస్కర్, బాలాజీనాయుడు, పి. వెంకటేశ్వర్‌రావు, దుబాయ్‌రాజు, రఘు, వెంకట్‌గాంధీ, కార్పెంటర్ శ్రీను, నగేష్, అయ్యబాబు, ఆనంద్, వాసు, ఎల్లార్, శశాంక్, చందు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో యాత్రకు స్పందనతోనే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమికి భారీ విజయం-కె.వేంకటేష్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ యువ నేత రాహుల్‌గాంధీ దేశ వ్యాప్తంగా చేపట్టిన భారత్ జోడో యాత్రవల్లనే,ఈసారి జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అధికంగా సీట్లను సాధించిందని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు,చార్మినార్ నియోజకవర్గం మాజీ ఇన్‌ఛార్జీ కె. వేంకటేశ్ పేర్కొన్నారు. మంగళవారం గాంధీ భవన్‌వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ భారత్ జోడో యాత్రవల్ల కోట్లాది మంది సామాన్యుల సాధక బాధలను స్వయంగా రాహుల్‌గాంధీ అడిగితెలుసుకున్నారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన పార్లమెంట్ ఏన్నికల్లో 8సీట్లను సాధించిందని,అందుకు సి.ఎం. ఏ. రేవంత్‌రెడ్డి కృషి ఎంతో ఉందన్నారు. గతంలో మూడు సీట్లు ఉన్న కాంగ్రెస్‌పార్టీ నేడు రేవంత్‌రెడ్డి సారధ్యంలో 8సీట్లను కైవసం చేసుకోవడంతో కాంగ్రెస్‌పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం పెల్లుబీకిందన్నారు.

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072